
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


బుధవారం 2 ఏప్రిల్ 2025


# సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



- నిరుపేదలు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం
- ఐదు వందల రూపాయలకే సిలిండర్ అందజేయడం
- ఆర్ టి సి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- చెప్పిందే ప్రభుత్వం చేస్తుంది
- రైతులకు రుణ మాఫీ చేశాం


మిగతా 4లో




## ప్రభుత్వ ఆసుపత్రి లలో రోగు లకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

### : ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తణిఖీ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లలో రోగు లకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, మెరుగైన నిర్వహణకు గుర్తింపుగా నిలుస్తాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా మనోరబాద్ మండలం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్, మందులు నిల్వచేయి స్టోర్ రూమ్, పరిశీలించారు. ఆయా వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారని. జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి మరో నిదర్శనమిదేనని, అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని అన్ని విభాగాల మెరుగైన నిర్వహణకు ప్రభుత్వ ఆసుపత్రులు తార్కాణాలు గా నిలుస్తాయని అన్నా రు .

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## పేదలందరికీ సన్న బియ్యం

### - టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల రెడ్డి




మిగతా 4లో


## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### : జిల్లా జడ్జి స్వాతి రెడ్డి




మిగతా 5లో


## నేడు కంకోల్ కు మంత్రి దామోదర రాక



మునిపల్లి మేజర్ న్యూస్: ఈద్ మిలాప్ పండగ సందర్భంగా ఈనెల రెండవ తేదీ బుధవారం నాడు మండలంలోని కంకోల్ గ్రామ సమీపంలో గల అభిషేక్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే వేడుకకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరు కానున్నారని రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ తెలిపారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం
### – గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రంగనబోయిన రామకృష్ణ



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : దేశంలోనే సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు రంగనబోయిన రామకృష్ణ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళ వారం రోజున మండల కేంద్రంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు సన్న బియ్యం గరీబోడు తినాలని ముఖ్యమంత్రి రాష్ట్రంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో అన్ని చోట్ల కూడా కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ది ప్రజా సంక్షేమ పార్టీ అని అన్నారు. గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అనవసరపు రాద్ధాంతాలు చేస్తున్నాయని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు ప్రతి నెల సన్న బియ్యం అందజేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల రాజేశం, నేరెండ్ల భూమగౌడ్, సురేష్, కుమార్, కిష్టయ్య , బాల్ కుమార్, ఎల్లయ్య, పరశురాములు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం
### : యువ నాయకులు అనంత్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్త ఆరెకటిక ఓం ప్రకాష్ అనారోగ్యంతో మ-రణించాడు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బి ఆర్ ఎస్ యువ నాయకులు పడమటి అనంత్ రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఆదుకోవడం వారి కుటుంబాలకు మేమున్నామని భరోసా కల్పించడం నాయకుల పైన ఉందన్నారు. మండలంలో ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన తన వంతు సహాయంగా ప్రజలను ఆదుకోవడం గత కొన్ని సంవత్సరాల నుండి చేస్తున్న కార్యక్రమమని తెలిపారు.

## శ్రీ చేన్న బసవేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్‌గిద్ద మండల పరిధిలోని మావినెల్లి గ్రామంలో సుప్రసిద్ధ పురాతన దేవాలయం శ్రీ చేన్న బసవేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి ఉగాది పండుగ పురస్కరించుకొని శ్రీ చేన్న బసవేశ్వర స్వామి వారి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఖేడ్ శాసనసభ్యులు



డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి శివానందశివచారి మహారాజ్ గారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం ఆలయ అర్చ



కులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని సన్మానించారు ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీలు పందరి రెడ్డి, పండరినాథ్ పాటిల్ మావినెల్లి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పంటించిన
### దుండగులను కఠినంగా శిక్షించాలి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంగా లో మంగళవారం రోజున దళిత సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన జరిగిన దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం, తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లాలోని కేటి దొడ్డి మండలం ఇర్కుచెడు గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దళితులు బహుజనులు కలసి స్టాండ్ నిర్మాణం చేసి విగ్రహం ఏర్పాటు ప్రయత్నంలో అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారు అంబేద్కర్ విగ్రహం పెట్టొదని దాని వల్ల మాకు ఇబ్బంది అవుతుందని ఘర్షణకు దిగారు. ఘర్షణలో భాగంగా కొంతమంది దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై పెట్రోల్ పోసి నిప్పంటించారు, అట్టి మంటలు ఆర్పే క్రమంలో విగ్రహంతో పాటు ఎస్ఐకి కూడా నిప్పు అంటుకుంది. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 76 ఏళ్లు గడుస్తున్న భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడం దురదృష్టకరమని దళిత ప్రజా సంఘాలు మండిపడ్డాయి ఇలాంటి సంఘటనలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల మాసంగా దేశం రాష్ట్రం మహనీయుల జయంతులు చేస్తున్న క్రమంలో ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమని ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన జీవోలు తెచ్చి రక్షణ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు జనగామ స్వామి, డొక్కా రామస్వామి, కాకి బాలరాజ్, బ్యాగరి రాజు, గుడ్ల బాబు, కొమ్మాట ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ
### -రేషన్ కార్డు దారులందరికి సన్న బియ్యం
### : ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు



కొండాపూర్ మెజర్ న్యూస్: కొండాపూర్ మండల్ కొండాపూర్ గ్రామం లో ఉగాది మరియు రంజాన్ కానుకగా పేదలకు ఉచిత సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ సన్న బియ్యం ఇచ్చినందుకు కొండాపూర్ మండల్ ప్రజల తరఫున మా ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభు కొండాపూర్ మాజీ ఎంపిటిసి నర్సింహారెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు . నర్సింలు జయరాములు డీలర్ రాజు. గోపాల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ దారులకు ప్రభుత్వం శుభవార్త
### లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసిన
### మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు, లబ్ధిదారులకు మంచి శుభవార్త అందజేయడం సంతోషకరమని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ... ఉగాది సందర్భంగా రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేయడం చాలా మంచి శుభవార్త అని సంతోషం వ్యక్తం చేశారు. ఎందరో బీదవాళ్లు రేషన్ బియ్యం పై ఆధారపడి ఉన్నవాళ్లు చాలా మంది ఉన్నారు, ప్రభుత్వం నుండి సన్న బియ్యం అందజేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ఉప్పొంగిపోయింది, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు తెలంగాణ ప్రజలకు అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి గోపాల్, కొల్లూరి మల్లేష్, ఉపేందర్ రెడ్డి ,అనిరుద్, జగదీష్, చదువు మల్లేష్, డీలర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరలో
### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామంలో ఉగాది సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమంలో మంగళవారం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ సర్పంచ్ దత్తు, నాయకులు శేఖర్, చక్రధర్, ప్రకాశం, యువ నాయకులు గౌరీ ప్రసాద్, హరిచరణ్, శంకర్ బాలరాజు, రమేష్, చింటూ నరేష్, పోచయ్య లింగయ్య, వెంకటేశ్వర గుడి కమ్యూనిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర భారతదేశ చరిత్రలోనే విప్లవాత్మక కార్యక్రమం

**దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ**
**: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు 80 శాతం మంది ప్రజలకు ఆహార భద్రత కోసం దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులదరికి తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మంగళవారం రోజున దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో సన్నబియ్యాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చామని ఈ ఉగాది పండుగ రోజున సూర్యాపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని పేద దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు కాంగ్రెసు ప్రభుత్వం అంది స్తుందన్నారు. పేద ప్రజలందరు కడుపునిండా తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్ర భుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని దళా రుల పాలుకాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచిందన్నారు. అధిక నాణ్యత కలిగిన సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుదన్నారుఎవరూ అధైర్యపడవద్దని అర్హులందరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. పాత రేషన్కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేం దుకు మీ–సేవ కేంద్రాల్లో వేలాది మంది దరఖాస్తులు చేసు కున్నప్పటికి ఇంకా తమ లాగిన్లోకి రాలేదని ఈ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే నూతన సభ్యుల పేర్లను చేర్చుతామని ప్రభుత్వం తెలియచేసిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుం దని అన్నారు. ప్రతి పేదవారి తరుపున వారి పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కొనసాగుతున్న దీక్ష.. - 56 వ రోజుకు చేరిన గ్రామస్తుల దీక్షలు

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ నూ వెంటనే రద్దు చేయాలి అంటూ– గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రజలు– అన్ని గ్రామాలలో నిరసన దీక్షలు– కొనసాగిస్తూనే ఉన్నారు, నేటికీ దీక్ష 56 వ రోజుకు చేరుకుంది. గ్రామస్తులు ఎన్ని రోజులు దీక్షలు చేపట్టిన, రాస్తారోకోలు చేపట్టిన, గానీ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం, లేదు అంటూ–గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పచ్చటి పల్లెలు– ప్రకృతిని– అందించే గ్రామాలు– వీచే చల్లటి గాలులు– గ్రామాల నిండా పంటలు– ఇలా మా బ్రతుకులు బ్రతుకుతుంటే మధ్యలో చెత్త డంపింగ్ యార్డ్ అంటూ మా గ్రామాల మధ్య వేయడం సరైన నిర్ణయం కాదు అంటూ, రైతులు గ్రామాల ప్రజలు బోరుణ విలపిస్తున్నారు. ఎన్ని ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నా గాని ప్రభుత్వం మా–పై మొండి వైఖరి చేయటం, సరైన నిర్ణయం కాదు అంటూ గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. డంపింగ్ యార్డ్ ఎత్తి వేసే వరకు మా పోరాటం ఆపే ప్రసక్తే లేదు అంటూ ముక్తకంఠంతో అయినా దీక్షలు కొనసాగిస్తామంటూ హెచ్చరింపు చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రజలు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.





# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం**
**: దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో 15వ వార్డులో సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. పేదలు సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డిదే అన్నారు. ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 15వ వార్డు ఇన్చార్జి అనంతుల భాగ్యమ్మ శ్రీనివాస్ దుబ్బాక మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ కడ్పల్ గ్రామా పరిధిలోని లక్ష్మణ్ నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు చిన్న అమ్మ మరణించిన విషయం తెలుసుకొని మంగళవారం వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు హనుమంత్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యంపంపిణీ చారిత్రాత్మ నిర్ణయం

## వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్




కొండాపూర్ మేజర్ న్యూస్: శ్రీమంతుడు తినే సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. నాణ్యమైన ఉచిత సన్న రేషన్ బియ్యాన్ని ప్రతి రేషన్ షాపులో అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ

**రేషన్ దారులకు సన్న బియ్యం అందజేసిన శశిధర్ రెడ్డి**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన, రేషన్ దారులకు ఉగాది సందర్భంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని అందజేశారు, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, శశిధర్



రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ హయాంలో బీదవారికి సన్న బియ్యం అందజేయడం చాలా మంచి నిర్ణయం అని సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అలాగే రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజ లకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలి పారు, ఈ కార్యక్రమంలో అనిరుద్ రెడ్డి గొల్ల మల్లేష్ రేషన్ డీలర్ మైపాల్ రెడ్డి ఇతర డీలర్స్ షాప్ యాజమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జ్వాలాముఖి ఆలయంలో పూజలు నిర్వహించిన

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ ఎడ్లరేగడి తండలో జ్వాలాముఖి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలుస్వీకరించిన నారాయ–ణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ సర్పంచ్లు బలరాం ప్రకాష్,రాజేందర్, మాజీ ఎంపీటీసీ అంబాజీరావు నాయకులు సాయ గౌడ్, సంగప్ప, రైల నాయక్ భీమ్ సింగ్, శంకర్, అంత్య నాయక్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం

## : రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- నిరుపేదలు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం
- ఐదు వందల రూపాయలకే సిలిండర్ అందజేయడం
- ఆర్ టి సి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- చెప్పిందే ప్రభుత్వం చేస్తుంది
- రైతులకు రుణ మాఫీ చేశాం





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర మొత్తం17263 చౌక ధరల దుకాణాలలో 2 లక్షల 91 వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభుత్వం అన్నారు.మంగళ వారం రోజున జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పట్టణంలోని బేడా బుడగ జంగాల 18 వ వార్డులో గల చౌక



ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది రోజున ప్రారంభించామన్నారు.రేషన్ షాప్ లలో సన్న బియ్యం పంపిణీ అనే ప్రక్రియ ఒక చారిత్రాత్మకమైనదన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి ఒక బృహత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.నిరుపేద ప్రజలు ఆరోగ్యంగా ఉంచడం కోసం మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుపేదల సైతం సన్న బియ్యం తింటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు సంబంధించి కోటిమంది మహిళలను కోటీశ్వరు లను చేయడం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.గ్యాస్ సంబంధించి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని చెప్పారు.ఆర్టిసి బస్సులలో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.పెద్ద ఎత్తున రైతులకు రైతు రుణమాఫీ చేశామని అన్నారు.నిరుపేద ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు చేసుకోవాలని సూచించారు.అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు .సన్న బియ్యం తీసుకుంటున్న ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు.

**జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి మాట్లాడుతూ....**

జిల్లాలో 686 రేషన్ షాప్ లు సన్న బియ్యం అందించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. నాణ్యత తో కూడిన సన్న బియ్యం తో అందించి ప్రజలందరూ ఆరోగ్యం గా ఉంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇదివరకే



స్కూల్, గురుకులలో సన్నబియ్యం అందిస్తున్నామనీ, రైతులకు వద్ద సన్న బియ్యం కొనుగోలు మిల్లర్ లకు పంపించి సన్న బియ్యం తయారు చేసి వాటిని రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు దారులకు అందిస్తున్నామన్నారు. ఎక్కడ ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా చూసుకోవడానికి అన్ని రకాలుగా పని చేస్తున్నామని చెప్పారు. మన రాష్ట్రంలో గల సన్న బియ్యం నాణ్యత బాగా ఉంటుంది కావున వివిధ దేశాలు సైతం అడుగుతున్నాయన్నారు.రేషన్ కార్డులలో కొత్త రేషన్ కార్డులు అందించడం పాత రేషన్ కార్డు లలో సభ్యులను చేర్చడం మార్పిడి చెయ్యడం వంటి ప్రజాపాలన కార్యక్రమంలో లో అందజేసిన దరఖాస్తుదారులకు ఇపుడు సన్న బియ్యం తీసుకోబోతున్నారనీ అన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్నా అప్లికేషన్ లు సైతం అన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ ప్రజాపాలన సేవ కేంద్రాలను ఉపయోగిఎంచుకోవాలని తెలిపారు . రాజీవ్ యువ వికాసం పతకం కింది 50000 నుండి 4 లక్షల వరకూ సబ్సిడీ రుణాలు అందించబోతున్నాయన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ వారికి సువర్ణ అవకాశం అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,అదనపు కలెక్టరు అబ్దుల్ హమీద్, ఆర్ డి ఓ రామ్మూర్తి, డీ సీ ఎస్ ఓ తనూజ, డి సి ఎస్ డి ఎం ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి కార్యక్రమం : ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో మరియు మండలంలోని ఆరూరు, ఇశ్రీతాబాద్ గ్రామాలలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా టిజిఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, తాసిల్దార్ సరస్వతి, ఉప తాసిల్దార్ వీరేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల అధ్యక్షులు సిద్ధన్న, తాజా మాజీ సర్పంచ్ మధు, ఇస్రితాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టిగోస్ శ్రీనివాస్, సయ్యద్ హాజీ, బ్రలాం శ్రీనివాస్, సయ్యద్ రసూల్, అబ్దుల్ రఫీ, రాజ్ కుమార్, దప్పు రేణుక, కె.సునీల్, ఒగ్గు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు భూమయ్య కాలనీలో టియుఎఫ్ ఐడిసి నిధుల ద్వారా రూపాయల 20 కోట్లతో సిసి రోడ్ల పనులకు మంగళవారం ఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ప్రధాన అవసరాలైన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ వార్డులోని పలు కాలనిలో సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలకు నోచుకోలేదు అన్నారు. ఇప్పుడు ఈ కార్యక్రమాలు చేపట్టడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ తాజా మాజీ కౌన్సిలర్లు నర్సింలు, హన్మండ్లు రాజేష్ చౌహాన్, నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ సన్న బియ్యం

### - టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల రెడ్డి



కంది సూర్య మెజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలోని రేషన్ దుకాణంలో మంగళవారం సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుందన్నారు. ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, లబ్ధిదారులకు నిరంతరాయంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందరికీ నాణ్యమైన ఆహారం అందేలా కృషి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా నగర సంకీర్తన



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మంగళవారం నగర సంకీర్తన కార్యక్రమం భక్తిపారవశ్యంగా నిర్వహించబడింది. స్థానిక పంచముఖ హనుమాన్ దేవాలయం నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు భజనమండలి భక్తులు భజనలు చేస్తూ ముందుకు సాగారు.అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యరావు పాల్గొని భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.పట్టణంలో భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.

## ఖేడ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 4వ వార్డు భూమయ్య కాలనీలో మంగళవారం టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 40 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు గత నెలలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింకు రోడ్డులను కలుపుతు ఖేడ్ పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో ఈ రోడ్డులోని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు మున్సిపల్ పట్టణంలో 20 కోట్ల నిధులతో ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీ మురికి కాలువలు మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే గారు అన్నారు ముందు

### ● నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ముందు కూడా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు గత ప్రభుత్వం మరియు గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ మున్సిపాలిటీలో నీ కాలనీల రోడ్లు అద్వానంగా తయారయ్యాయని కేవలం బిఆర్ఎస్ నాయకుల కాలనీలలో మరియు వారి ఇండ్ల ముందలనే రోడ్లు వేసుకున్నారు అన్నారు కానీ మా ప్రభుత్వం మరియు నేను పార్టీలకు అతీతంగా ఏ కాలనీలో సమస్యలు మరియు రోడ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో ముందుగా ఆ కాలనీలో డ్రైనేజీ కాలువలు మరియు రోడ్లను వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు స్వయంగా నేనే నారాయణఖేడ్ పట్టణంలో ప్రతి గల్లి గల్లి తిరిగి ఎ కాలనీలో అయితే సమస్య ఉందో తెలుసుకొని ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం కాలనివసూలు ఎన్నో ఏండ్ల సమస్యను ఎప్పుడూ కూడా మా కలని రోడ్డుకు నోచుకోని మా కలలనీ మా సమస్యని పరిష్కరించి రోడ్డు ను మరియు డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు నర్సింలు హనుమా%శీ%డ్లు, రాజేష్ చౌహాన్, సీనియర్ నాయకులు వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి కట్టకింది సంజీవ రెడ్డి శివకాంత్, సంగమేశ్ పాటిల్, కాలనీ పెద్దలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ పరిధిలో హనుమంతరావుపేట్ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఉగాది సందర్భంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని ఆ భగవంతునికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువలతో సన్మానించి ఆశీర్వదించారు అనంతరం ఎమ్మెల్యే హనుమంతరావుపేట్ గ్రామానికి చెందిన







బేకరీ రాములు కుమారుడికి నవోదయ పరీక్ష సీటు సంపాదించిన సందర్భంగా పిల్లాడికి అభినందించి పిల్లాడి చదువులకు మరియు బుక్షులకు అవసరాల ఖర్చులకోసం కొంత మొత్తం డబ్బును బాలుడికి అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి . ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అనంద్ స్వరూప్ సెట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ జయ రాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ పటేల్నానాయకులు రమేశ్ చవాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ముదిరాజ్ శంకర్ మాజీ ఎంపిటిసి నారాయణ మల్ల గౌడ్ మస్కూరి సంగమేశ్, మాటరీ సాయిలు, ఖలీల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివరాజ్ సర్దార్ నాయక్, బంజా సంగప్ప, డాక్టర్ శీను ఈగ విట్టల్, నాగభూషణం, విశ్వనాథం, పోశయ్య రామా గౌడ్, మారుతి భూమయ్య సంజీవులు అంతయ్య నాందేవ్ చక్రధర్ సత్తయ్య పేర్ల రాములు పిష్కె విటల్ గోస్క శేఖర్ సాయిల్ కొండ శోభన్ కొండ శంకు వగ్గు సాయన్న నారా గౌడ్ సాయిలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో నిరసన – కంది పంచాయతీ కార్యాలయం ఎదుట కాలనీవాసుల ఆందోళన



కంది సూర్య మెజర్ న్యూస్.... కంది పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రంగా మారింది. పంచాయతీ నలుగవ వార్డు కాలనీవాసులు మంగళవారం ఖాళీ బిందెలతో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.మంచినీటి సరఫరా నిలిచిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేసిన కాలనీవాసులు, గత నాలుగు రోజులుగా నీళ్లు రావడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం నుంచి సరైన నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఇది పేదలకు భారంగా మారిందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కాలనీవాసులు పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## గోవర్ధన్ రెడ్డికి శ్రీరామనవమి ఉత్సవ పత్రిక అందజేత

### ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ బోజిరెడ్డి



గుమ్మడిదల మేజర్ న్యూస్ : జిన్నారం మండల కేంద్రంలోనీ రామాలయంలో ఏర్పాటు చేస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాలకు సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి శ్రీరామనవమి ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ చైర్మన్ బోజిరెడ్డి అందజేశారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయనను కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ భోజిరెడ్డి మాట్లాడుతూ... జిన్నారం మండల కేంద్రంలోని రామాలయంలో రాములోరి కళ్యాణం కన్నుల పండుగ జరుపుతారు, హైదరాబాద్ నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణం లో పాల్గొంటారు తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొంటారు, కాబట్టి అన్ని ఏర్పాట్లు చేసాం అని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు, రాములోరి ఉత్సవ సేవలు రామాలయం నుండి పురవీధుల్లో వారం రోజులపాటు ఉత్సవాలు జరపబడతారు, గ్రామస్తులంతా కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం సర్వేనెంబర్ 1కి చెందిన హెచ్ఎండిఏ భూముల్లో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను జిన్నారం పోలీసులు అడ్డుకొని స్టేషన్ తరలించారు.ఈ మేరకు ఎస్సై నాగలక్ష్మి హెచ్ఎండిఏ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లోంచి మట్టి తవ్వకాలు జరిపిన తరలించినట్లయితే చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### : జిల్లా జడ్జి స్వాతి రెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్:సమాజంలోని ప్రతి పౌరుడు విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు సిద్దిపేట జిల్లా జడ్జి స్వాతి రెడ్డి. సిద్దిపేట రూరల్ మండలం చింత మడక గ్రామంలోని ఎం.జె.పి పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ,జిల్లా జడ్జి స్వాతి రెడ్డి విచ్చేశారు.ఈ సంధర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రతి పౌరులు న్యాయ వ్యవస్థ,చట్టాల మీద,బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అలాగే తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే ప్రతి ఒక్కరికి హక్కులు ఏర్పడుతాయని ప్రతి పౌరుని హక్కుల గురించి భారత రాజ్యాంగంలో పటిష్టమైన చట్టం చేశారన్నారు.ఈ మధ్యకాలంలో ఫోక్సో కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని విద్యార్థులు తమ తమ జీవితంలో సక్సెస్ కావాలంటే మీకు నచ్చిన రంగంలో నైపుణ్యత సాధించి దానికోసం కష్టపడాలని అప్పుడే జీవితంలో స్థిరపడి తమ కాళ్ళ మీద తాము నిలబడగలరని సూచించారు.లీగల్ అథారిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అపూర్వ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత,అడ్వకేట్ అరవింద్,కోర్టు సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్,ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని వివిధ వార్డులలో మంగళవారం రేషన్ డీలర్ సత్యం సెట్ రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోకసరి రుజువైందనీ ఎమ్మెల్యే గారు అన్నారు దేశంలో ఏ రాష్ట్రం కానీ ఏ పార్టీ గాని చేయని ఒక గొప్ప నిర్ణయం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆని ఎమ్మెల్యే అన్నారు పేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీగా పేదలకు ఏది అవసరం ఉందో తెలిసిన పార్టీగా పేదలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేదని ఎమ్మెల్యే అన్నారు గతంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కేవలం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గాని నాయకుల యొక్క ఇండ్ల ముందలనే సిసి రోడ్లు కానీ సిసి మురికి కాలువలు వేసుకున్నారు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలతో తేడా లేకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఎక్కడైతే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో మొదట అక్కడనే సిసి రోడ్లు గాని సిసి మురికి కాలువలు గాని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు మహిళా సోదరీమణులు ఎంతో సంతోషంతో ఏ ప్రభుత్వం చేయని పనిని మీరు చేసి దాని కుడి సన్న బియ్యం తినే ఈ రోజుల్లో ఒక బిదవాడికి సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీకి మరియు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు హనుమాండ్లు, నర్సింలు, డిప్యూటీ తాసిల్దార్ రాజు పాటిల్ నాయకులు తాహెర్ ఆలీ రమేష్ చౌహాన్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి సత్యం సెట్, నర్సింలు సెట్, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వగురు మహాత్మ బసవేశ్వర విగ్రహావిష్కరణ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సదాశివపేటలోని కశెట్టి వెంచర్లో, శివ శ్రీ లింగైక్య కశెట్టి విశ్వనాథం వారి జ్ఞాపకార్థం, వారి కుమారులు కశెట్టి రమేష్, రాజు దంపతుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విశ్వగురు మహాత్మ బసవేశ్వర విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. స్థానిక బసవేశ్వర మందిరంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మండలి అధ్యక్షులు శివ శ్రీ గందిగే రాజు, కశెట్టి రమేష్, రాజు దంపతులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ వేడుకలో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ (అడ్వకేట్) పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే, ఈ కార్యక్రమంలో సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింల, నాగు తదితరులు హాజరయ్యారు. మహిళా సభ్యులుగా అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ, శశికళ, శిరీష, పల్లవి, సంధ్యా, రమా, స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష, పల్లవి, లలిత ఇతర సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవం బసవేశ్వరుని నడమునిలిచి నడిపించిన సమతా సాంస్కృతిక విలువలను నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచేలా చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం మంగళవారం రోజున నియోజక వర్గంలోని తొగుట మండలం కాన్గల్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేడు ఈ ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతుండని తెలిపారు. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తుండన్నారు. ఏదైనా పేదోళ్లకు ఒక గొప్ప సంక్షేమం అందాలన్నారు. నలుగురిలో గౌరవంగా ఉండాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి మరొకసారి చూపిస్తున్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇస్తున్న దొడ్డు బియాన్ని రేషన్ షాప్ ల వారితో అక్రమంగా కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని మిల్లర్ల మాఫియా రీసైకిలింగ్ చేసి ప్రభుత్వానికి కిలో 40 రూపాయలకు అమ్మి వాటితో కోట్లకు పడిగెత్తారు. అప్పటి ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మకై కోట్లను దోచుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోచి పెట్టారు పేదోనికి నాలుగు మెతుకులు పెట్టలేకపోయారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని మిల్లర్ల దోపిడీపై ఉక్కు పాదం మోపిందన్నారు. తెలంగాణలోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లోల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. మొత్తానికి శ్రీమంతుడు తినే బువ్వను పేదోనికి తినిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు నిరుపేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం రేషన్ షాపుల్లో పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగింది అని తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మూడుపూటలా సన్న బియ్యంతో అన్నం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శ్రీమంతుడే కాదు ప్రతీ పేదవాడు సన్న బియ్యంతో అన్నం తినాలని ప్రజా ప్రభుత్వం ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారన్నారు అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, జ్ఞానేశ్వర్, రాజు గౌడ్, మరియు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు ప్రజాస్వామీకం



మద్దూర్/మేజర్ న్యూస్ : హెచ్ సి యు భూములు అమ్మవద్దని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో హెచ్ సి యు భూముల వద్దకు ధర్నా కోసం వెళ్లే సిపిఎం మద్దూరు దూల్మిట్ట మండల కార్యదర్శులు ఎండి షఫీ,రాజు లను మద్దూరు పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శులు మాట్లాడుతూ అక్రమఅరెస్టులు అప్రజాస్వామికమని అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హెచ్ సి యు భూముల విక్రయాలను విరమించుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన అతికం స్వామి గౌడ్,ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, తెలుపగా వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు జెల్లా దుబ్బరాజా గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, అంజా గౌడ్,పర్శా గౌడ్,రాజు,ఫిరోజ్, శంకర్,బాలరాజు,రాజా గౌడ్, రామా గౌడ్,కర్రే బాలయ్య, స్వామి,చంద్ర గౌడ్,కేశాల లక్ష్మణ్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## గిర్మాపూర్ లో ఉచిత రేషన్ బియ్యం పంపిణీ



కొండాపూర్ మేజర్ న్యూస్: గిర్మాపూర్ గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మాజీ సర్పంచులు నిర్మల. జయ రాములు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పేదల కోసం సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం గొప్ప పథకం అని తెలిపారు రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు యువజన సంఘాల నాయకులు ఉపసర్పంచ్ ఆంజనేయులు రేషన్ డీలర్ శ్రీనివాస్ నాయకులు శంకర్ యాదవ్. రాములు. రాము తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటిని ఉచితంగా అందించడం అభినందనీయం

సంగారెడ్డి మేజర్ న్యూస్...వాసవి మా ఇల్లు సంస్థ ద్వారా వేసవిలో పాటు రెండు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు 100 రోజులపాటు ఉచితంగా త్రాగునీటిని అందించడం అభినందనీయమని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన రెండు మంచినీటి ట్యాంకర్లను ఫసల్వాదిలోని ఆశ్రమంలో మంగళవారం పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో వీధి వ్యాపారులకు పెద్ద గొడుగులను, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారని చెప్పారు. వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి మా ఇల్లు ద్వారా 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు చెప్పారు. వరుసగా రెండో సంవత్సరం కూడా వేసవిలో ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డా! శ్రీధర్, నీహార్ హాస్పిటల్స్ రాజు, పుల్లూరి ప్రకాష్,ఆమేటి మహేందర్, జూలకంటి బుచ్చిలింగం, మ్యాడం రాధకిషన్, నామా భాస్కర్,కొత్త రవీందర్,అనుముల సంతోష్,చంద్రిక కరుణాకర్,సరాఫ్



భూకుమార్,మిరియాల పీతాంబర్ ,ఏం. గోపాల్ రెడ్డి, గుండ్లపల్లి నరేష్ కుమార్ , సుధాకర్,గంగేరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# రామయంపేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా దీమే యాదగిరి సభ్యుల సహకారంతో మూడోసారి ఎన్నిక







రామాయంపేట మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట 2025-2026 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా మూడవసారి పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అయిన దేమే యాదగిరి నీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అలాగే ప్రధాన కార్యదర్శిగా జీడి తిరుపతి( నిజాంపేట), కోశాధికారిగా జిపి స్వామి( నిజాంపేట)లను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ టీవీ పురుషోత్తమాచారి సమక్షంలో స్థానిక మెహర్ సాయి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దేమే యాదగిరి మాట్లాడుతూ క్లబ్బు సభ్యుల సహకారాలతో రానున్న రోజుల్లో లైన్స్ క్లబ్ సేవలను విస్తృత పరిచి, గ్రామాలలో చక్కటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.మొక్కల పంపకం,నీటి సంరక్షణ, అవయవదానం,ఉచిత కంటి మరియు దంత వైద్య ఆరోగ్య శిబిరాలు విరివిగా నిర్వహిస్తామని యాదగిరి ప్రకటించారు.స్కూల్ లలో విద్యార్థులకు వ్యాస రచన,కెపాసిటీ బిల్డింగ్ గురించి సమావేశాలు ఏర్పాటు చేస్తామని ప్రధాన కార్యదర్శి తిరుపతి వెల్లడించారు. తమను ఎన్నుకున్నందుకు రీజియనల్ చైర్మన్ సంజయ్ గుప్తా, జోన్ చైర్ పర్సన్ సుఖేందర్, ఏరియా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి,డిసీలు లక్ష్మణ్ యాదవ్, కైలాసం, దారం రమేష్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం అధికారంలో ఉన్నా దుబ్బాక ను పట్టించుకోలేదు

## స్వరం మారింది..ఇది జగమెరిగిన సత్యం : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త.ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్య



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన దుబ్బాక నియోజక వర్గన్ని పట్టించుకోలేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రంజాన్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. గతములో మా బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఈ దుబ్బాక నియోజక వర్గన్ని పట్టించుకోలేదని నిధులు రాలేదని వ్యాఖ్యానించారు. ఇది జగమెరిగిన సత్యం అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి గంటపాటు దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన సమస్యల గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఈ దుబ్బాక నియోజక వర్గ సమ్యల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే నియోజక వర్గనికి కావాలసిన వాటికి మంజూరు చేశారని కొనియాడారు. పార్టీలకతీతంగా నియోజక వర్గ అబివృద్ధి కోసం పాటు పడలన్నారు. దుబ్బాక లో స్థల పరిశీలన జరుగుతుందన్నారు. అడిగిన వెంటనే అబివృద్ధికి అనుమతించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత భివందనాలు తెలిపారు.

# సంగీతం గ్రామంలో రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇంత గొప్ప పథకం అమలు కాలేదు దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారు హుజూర్ నగర్ లో పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం శ్రీమంతులే కాదు పేద ప్రజలు సన్న బియ్యం తినాలి అని రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి చేకూరుతున్న లబ్ధి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాయికోడ్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ ప్రభాకర్ రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో మంగళవారం నాడు రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ప్రారంభించారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఒకనాడు తెల్లన్నం అంటేనే తెల్వకుండే పండగ పూటనే తినేది నేడు ప్రతీ పేదవాడికి మూడుపూటలా అన్నం పెట్టాలని శ్రీమంతుడే కాదు ప్రతీ పేదవాడు సన్న బియ్యం తినాలని ప్రజా ప్రభుత్వం ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని



సోనియా గాంధీ తీసుకొచ్చారన్నారు, అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,యూత్ ఉపాధ్యక్షుడు డిఆర్ రాజు ,యువ నాయకులు రాజు కురుమ రఫిక్ మియా,మాజీ పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ బాలయ్య,అనిల్,జాని,జైపాల్,డీలర్లు రవి,రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుగు గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని కడవేరుగు గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చేర్యాల లో సన్న బియ్యం పంపిణీ



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చేర్యాల పట్టణంలోని 9వ వార్డులోని(పోచమ్మ గుడి వీధి) రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి,మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య, మంచాల చిరంజీవులు మార్కెట్ డైరెక్టర్ తడక లింగం కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ అల్లం శ్రీనివాస్, మామిడాల నాగరాజు,మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ ఎండీ ఖాజా,అంబాల నాగేశ్వర్ గౌడ్ పచ్చిమడ్ల వెంకటయ్య కాటం శ్రీనివాస్ పోతుగంటి ప్రసాద్, అంబాల బుచ్చి రాములు గౌడ్, చింతల మల్లేశం తడకపల్లి చందు,జిల్లా రాజేశం వంగపల్లి శ్రీనివాస్ ఖాత శ్రీనివాస్, ఆముదాల శ్రీనివాస్ రెడ్డి అల్లం రమేష్ నర్ర కేశవులు బుడిగే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవీరభద్రేశ్వర జాతర మహోత్సవ

## ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక ఆవిష్కరణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం జాతర మహోత్సవ కార్యక్రమ వివరాల ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఆలయ మాజీ చైర్మన్ నాట్కరి మణయ్య మరియు గ్రామ పెద్దలు,యువకులు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అన్ని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన శ్యామ్ రావు

రామచంద్రాపురం మేజర్ న్యూస్: పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి ఉస్మాన్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ సన్న బియ్యం కార్యక్రమాన్ని ఉస్మాన్ నగర్ గ్రామంలో పర్స శ్యామ్ రావు సోదరి పర్స కనకమ్మ రేషన్ షాపులో సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ఘనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిందని కావున అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి , సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తం కుమార్ రెడ్డి గారికి, సంగారెడ్డి జిల్లా మినిస్టర్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి,పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారికి, మెదక్ పార్లమెంటు టెస్టడ్ అభ్యర్థి నీలం మధు గారికి, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ గారికి, గాలి అనిల్ కుమార్ గారికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రేషన్ బియ్యం కార్యక్రమంలో అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలు రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకున్నాయి, ఈ సందర్భంగా



సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కావలి రాములు, గాండ్ల వినోద్ కుమార్, పర్స రాములు, సోమ సుందర్, మహిళలు: కురుమ సువర్ణ, జ్యోతి, మంజుల,రమాదేవి, సాలమ్మ,లక్ష్మి, శోభ రాణి, కుమ్మరి లలిత, కుమ్మరి పద్మ ,భూదేవి, కుమ్మరి జ్యోతి,.. తదితరు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ఈ నెల 14వరకు పొడగింపు

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇబిసి ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చును. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలెను. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు ఉండవలెను. 1. రూ. 50 వేల లోపు రుణం – 100 శాతం రాయితీ2. రూ. 1 లక్ష లోపు రుణం – 90 శాతం రాయితీ 10% బ్యాంకు రుణం3. రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం – 80 శాతం రాయితీ 20% బ్యాంకు రుణం 4. రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం – 70 శాతం రాయితీ 30% బ్యాంకు రుణం దరఖాస్తు ఓ బి ఎం ఎం ఎస్ ఆన్లైన్ బెన్ ఫి సరీ మనేజ్ మెంట్ & మానిటరింగ్ సిస్టమ్ వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రము యందు సమర్పించవలెను. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్లైన్ యందు దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేది 14.04.2025.

దరఖాస్తు చేసుకుంటూ కావలసిన డాక్యుమెంట్లు:–ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికెట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికెట్ ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్ పాస్పోర్టు సైజు ఫోటోలు. పెట్టవలేనని ఎంపిడిఓ భాస్కర్ శర్మ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోం : రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నేతలు

సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట జిల్లాలో 16 సంవత్సరాల క్రితం నంగునూరు మండలంలోని ముండ్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యు-ువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అవిలయ్య ఆరోపించారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేట నుండి ముండ్రాయి మీదుగా ఎల్కతుర్తి వరకు కొనసాగుతున్న హైవే రోడ్డు విస్తరణ,నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఐదు గ్రామాల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా అక్కడే ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని ఇందుకు స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో, గ్రామ నాయకులు,మండల బిఆర్ఎస్ నాయకులు బాధ్యతగా వ్యవహరించి అంబేద్కర్ విగ్రహాన్ని అదే స్థలంలో సర్కిల్ ఏర్పాటు చేసి మండలానికి ఆదర్శంగా నిలిచి, శూద్ర కులాలైన ఖమ్మ,రెడ్డి,వెలమ, కులాలకు అంబేద్కర్ చేసిన సేవలకు రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ విగ్రహాన్ని తొలగించాలని కొంతమంది స్థానిక నాయకులు ప్రయత్నిస్తున్నారని అటువంటి కుటిల ప్రయత్నాలు మానుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి. యల్. యాదగిరి మాట్లాడుతూ ఒకవేళ అంబేద్కర్ విగ్రహం తొలగిస్తే కులాలు, మతాలు,రాజకీయాలకతీతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఇందుకు ఉదాహరణగా ట్యాంక్ బండ్,తదితర చోట్ల విగ్రహాన్ని మార్చాలనే ప్రయత్నాలు ఆగి పోయిన విషయం మరవద్దని



హెచ్చరించారు. ఈ

విగ్రహా రక్షణ నియోజకవర్గానికి,మండలానికి, చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులదేనని అన్నారు. ఒకవేళ జాతీయ రహదారి విస్తరణ పేరుతో విగ్రహాన్ని మారిస్తే అందుకు స్థానిక రాజకీయ నాయకులు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్,కోశాధికారి మరియన్న,జిల్లా కోఆర్డినేటర్ కల్లాటి సంజీవ్,న్యాయవాది ఎ. బాపురావు,నాయకులు గంటమల్లేష్,బాల్ రాజు,యాదగిరి, కోడూరు రాంబాబు,కె. రాజు, కనకయ్య,దేవులపల్లి బాల్ రాజు, న్యాయవాది బాల్ రాజు,మహేష్, మల్లిగారి ప్రసాద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అండతోనే అక్రమ ఇసుక రవాణా : బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్



మద్దూరు/మేజర్ న్యూస్ : ఉమ్మడి మద్దూరు మండలంలో అధికారుల అండతోనే అక్రమ ఇసుక రవాణా సాగుతుందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సోగాల మనోజ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న అధికారులు తమకేం పట్టనట్లుగా చోద్యం చూస్తున్నారన్నారు. వివిధ గ్రామాలలో ఉన్న ప్రధాన వాగుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తూ ఇసుక వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఎన్నో చట్టాలు ఉన్న సంబంధిత శాఖల అధికారులు అరికట్టడం లేదన్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో రెవిన్యూ పోలీస్ శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఆకునూర్ గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్నబియాం పథకాన్ని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అనుముల రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటికొండ రాములు, జంబుల వెంకట్ రెడ్డి, వెలుగల రఘువీర్ రెడ్డి,పోరండ్ల వెంకటేష్, రణం శ్రీకాంత్ , శిగుళ్ల బాలరాజు,మెంటే ఉపేందర్ ,తోళ్ల వేణు, ప్రారంభించారు. పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.. ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి పాలాభిషేకం చేయడం జరిగింది.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### : టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి




మేజర్ న్యూస్,నంగునూరు: రాష్ట్రంలోని చౌక ధరల దుకాణాల ద్వారా సుమారు 2.85 కోట్ల పేదలకు సన్న బియ్యం చారిత్రత్మకం అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం తెలుగు సంవత్సరం ఉగాది రోజున ప్రారంభించడము గొప్ప నిర్ణయం అన్నారు. ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నారని చెప్పారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85 శాతానికి పైగా దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ.10 నుంచి రూ.13లకు విక్రయించడమో లేక డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొతం తీసుకుని వెళడం జరిగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించిందని చెప్పారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిందన్నారు. ప్రజలు తినని దొడ్డు బియ్యాన్ని రూ.10,665 కోట్లు వెచ్చించి పంపిణీ చేయడం కంటే అదనంగా మరో రూ.2,800 కోట్లు వెచ్చించి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ఉచిత బియ్యం పథకం సద్వినియోగం అవుతుందని అధ్యయనంలో తేలిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, బ్లాక్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, ముస్త్యాల యాదగిరి, చెలికాని యాదగిరి, రాగుల కృష్ణ, రాగుల కనకయ్య, తిప్పని రాజేష్, మోతెకాని కనకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న సిద్ధిపేటలో నందిని సిధారెడ్డి బందారం కథలు పుస్తకావిష్కరణ సభ

## – హాజరుకానున్న ప్రముఖ సంపాదకులు కే.శ్రీనివాస్,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు



సిద్ధిపేట:మేజర్ న్యూస్:ప్రఖ్యాత కవి,రచయిత,తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన కథా సంపుటి బందారం కథలు పుస్తకం ఆవిష్కరణ సభ ఈ నెల 8న సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు తెలిపారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం కార్యక్రమ ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె.రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరితో కలిసి మాట్లాడుతూ ప్రఖ్యాత రచయి-ంత,కవి,డాక్టర్ నందిని సిధారెడ్డి కవిగా సాహిత్య ప్రపంచం లో తనదైన చెరగని ముద్ర వేశాడని అన్నారు.ఆయన స్వగ్రామమైన బందారంలో తన జీవిత అనుభవ సారాన్ని కథలుగా రూపొందించి బందారం కథలు పేరిట వెలువరించారని ఆ కథా సంపుటి ఆవిష్కరణ సభ సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఈనెల 8న సాయంత్రం 04:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు కె.శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని ఈ సభలో ప్రముఖ గాయకుడు,కవి,శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా హాజరవుతారని తెలిపారు.రచయిత వి.శంకర్ పుస్తక పరిచయం చేస్తారని తెలిపారు.సభలో ప్రముఖ రచయితలు తైదల అంజయ్య, పొన్నాల బాలయ్య,సిద్దెంకి యాదగిరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.కావున కవులు,రచయితలు, సాహిత్య కారులు,గాయకులు, కళాకారులు సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత పప్పుల రాజిరెడ్డి,తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య,గౌరవ అధ్యక్షులు తోట అశోక్,తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, కవి గంభీర్ రావుపేట యాదగిరి,మరసం ఉపాధ్యక్షులు అలాజ్ పూర్ శ్రీనివాస్,కవి మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

# సంగీతం గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన : మండల మాజీ యూత్ అధ్యక్షుడు ప్రభాకర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వర గుడి ఆవరణలో మంగళవారం నాడు సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన రాయికోడ్ మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ మరియు సీనియర్ నాయకుడు శశికాంత్ పటేల్, సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,గ్రామ యూత్ అధ్యక్షుడు మూస,సీనియర్ నాయకులు,రఫిక్ మియ, శంకరయ్య స్వామి,రవి,శివకుమార్, సతీష్, వీరేశం,మోహన్,అనిల్,వెంకట్ జపూ మొహిన్,సద్దాం, ఖుద్దుస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు



## *– గ్రామాల్లో సమస్యలు అతలాకుతలం*
## *– ఎవరికి చెప్పుకోవాలో తెలియని వైనం*

కొల్చారం మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు గ్రామాల్లో సమస్యలు ఎప్పుడు తీరుస్తారు కొత్త గవర్నమెంట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా గ్రామ పంచాయతీల గురించి పట్టించుకునే నాధుడే కర-ంవైన వైనం సర్పంచుల కాలపరిమితి ముగిసి పోవడంతో గ్రామ పంచాయతీల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి దిక్కులేని పరిస్థితిలో ఉన్నటువంటి వైనం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు చేపడితే కొత్తగా వచ్చిన సర్పంచ్లకు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు సర్పంచ్ చర్యలు తీసుకొని గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే పరిస్థితి ఉంటుంది ఇప్పుడు ఉన్న గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యలను పట్టించుకోవడం లేదు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి అని అర్థం కాని పరిస్థితుల్లో అయోమయంలో ఉన్నటువంటి వైనం అసలే ఎండాకాలం మొదలవుతుంది నీటి సమస్య గురించి చాలా ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు అప్పట్లో ఉన్నటువంటి గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ఇప్పుడు చాలా ఇబ్బందికరంగా మారింది అప్పట్లో ప్రతి గ్రామాల్లో బోరుబావి వేయించిన అధికారులు ఇప్పుడు మిషన్ భగీరథ వచ్చినప్పటి నుంచి బోరుబావి గురించి మరిచిపోయిన ఇప్పుడు నీటి ప్రాబ్లం చాలానే ఉన్నాయి గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రాలేదంటే ఎటు వెళ్ళాలో తెలియ ని వైనం గ్రామాల్లో సర్పంచ్ పాలన ఉండి ఉంటే తక్షణమే తగు చర్యలు చేపట్టేవారు ఇప్పుడు ఉన్న ప్రత్యేక అధికారులు నిమ్మకు నీరులా మారారు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని వైనం తక్షణమే అధికారులు గ్రామ పంచాయతీల సమస్యలు తీర్చాలని గ్రామాల్లో ఇబ్బందులు కు గురవుతున్న ప్రజలు వాపోతున్నారు విచ్చలవిడిగా దోమలు స్వైరా విహారం చేస్తున్నాయి దోమ కాటుతోడెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది తక్షణమే చర్యలు చేపట్టి తాగునీటి ప్రజల సమస్యల పట్ల అధికారులు తగు చర్యలు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

# వట్టిపల్లి మండలంలో,

## సన్నబియ్యం పథకం ప్రారంభం



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని పలు గ్రామాలలో ముఖ్య మంత్రి ,రేవంత్ రెడ్డి ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశానుసారం ,(సన్న బియ్యం పథకం) ప్రారంభించినారు. తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికీ, ఒక మనిషికి (ఆరు) కిలోల చొప్పున పంపిణీ చేయనున్నారు .పలు గ్రామాలలో నాయకులు మాట్లాడుతూ ,దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం ఈ పథకం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ,ఆయా గ్రామాల నాయకులు, డీలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# బి ఆర్ టి యు నాయకుడి చొరవతో డ్రైవర్ కు వేతనం అందజేత

జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో డ్రైవర్ గా పని చేసే రాజు యాదవ్ కు రావలసిన వేతనాన్ని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకులు రవి సింగ్ యాజమాన్యంతో చర్చించి అందించేందుకు కృషి చేశారు.పరిశ్రమ యాజమాన్యం అకారణంగా పనిలో నుంచి తీసివేసి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గ్నురి చేస్తుందని రాజు యాదవ్ కార్మిక నాయకుడిని కలిసి విన్నవించారు. ఈ మేరకు కార్మిక నాయకులు రవి సింగ్ సదరు పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి డ్రైవర్ కు రావలసిన నెల వేతనాన్ని స్వయంగా అందించారు. తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడికి డ్రైవర్ రాజు యాదవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు అనిల్, సుదర్శన్, జగ్నన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ సుభాష్ విగ్రహం వద్ద

## అంబలి కేంద్రం ప్రారంభం



తూప్రాన్: మేజర్ న్యూస్ : శ్రీ సూర్య చంద్ర ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలం గురించి మంగళవారం రోజు సుభాష్ వద్ద “అంబలి పంపిణీ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ అంబలి కేంద్రం ప్రతి రోజు ఉదయం 11.00గం. నుండి 12.00 గం.లవరకు ఒక గంట సేపు కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం రోజు నుంచి ప్రారంభమైన ఈ వేసవికాలంలో ప్రతిరోజు ఈ అంబలి కార్యక్రమాన్ని శ్రీ గణేష్ బట్టలు దుకాణం యజమాని శివరామ్ దేవసాయి వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నాయకులు ఆకుల శ్రీరాములు, స్వర్గం వెంకట నారాయణ, ఎక్కళ్ దేవ్ వెంకటేష్ యాదవ్, జంగం రాములు, గణపతి టెక్స్ టైల్స్ బట్టల దుకాణం యజమాని శివరామ్ దేవసాయి, అతని కుమారులు, షాప్ సిబ్బంది, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## –సన్న బియ్యంతో పేదల సంతోషం : గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

గజ్వేల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు రేషన్ దుకాణాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, గతంలో రూ. 5 కిలో బియ్యం ఉన్నదాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ. 2 లకు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదీనన్నారు. ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా



సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ , అజ్గార్ జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, డప్పు గణేష్, సత్యం, అరుణ్ ,శ్రావణ్, ఈదుగాని శివులు, దయ్యాల యాదగిరి, కిష్ట, రెడ్డి, అంజద్ పాల్గొన్నారు.

# నేడు మద్దూర్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

మద్దూరు/మేజర్ న్యూస్: నేడు మద్దూరు మండల కేంద్రంలోని రెండవ డీలర్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించనున్నట్లు మద్దూర్ తహసిల్దార్ ఏజీ రహీం తెలిపారు. ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.